మున్సిపల్ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

పట్టణంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ముగించుకొని వెళ్తున్న కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ వాహనాన్ని సిఐటియు నాయకులు అడ్డుకుని మున్సిపల్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ అమలు, డ్రైవర్లకు రూ. 18,500 వేతనం, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలు, ఆప్కాస్ రద్దు చేసి జీరో వన్ జీరో పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని కోరారు. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

హామీలన్నింటినీ అమలు చేశాం

◆ జిల్లాలో 16,049 మందికి నేతన్ననేస్తం సాయం ◆ ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి-మడకశిర

ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. మడకశిర పట్టణంలోని టిటిడి కల్యాణ మండపంలో జిల్లా స్థాయి నేతన్న నేస్తం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ రమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఒ కొండయ్య, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చిన నాలుగేళ్లలో దాదాపు 99 శాతంపైగా హామీలను అమలు చేశారన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలను ఆయా గ్రామాల్లోనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. నేతన్న నేస్తం సాయం చేనేత కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం పథకం కింద అర్హత కలిగిన 16,049 మంది చేనేత కుటుంబాలకు 24 వేల చొప్పున రూ.38.51 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం జిల్లాలోని చేనేతలకు మంజూరైన రూ.38.51 కోట్ల మెగా చెక్కును కార్మికులకు అందజేశారు.

మడకశిర నియోజకవర్గం అభివద్ధికి చర్యలు
జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం

మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోందని, ఇందుకు తగ్గట్టుగానే ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. టిటిడి కల్యాణ మండపంలో శుక్రవారం నాడు మడకశిర నియోజకవర్గ అభివద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రితో ఆపటు కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్న పథకాల ద్వారా నియోజకవర్గంలో అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. సంక్షేమం. అభివద్ధి ఎంత ముఖ్యమో అవినీతి రహిత పాలన కూడా కూడా అంతే ముఖ్యమని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అభివద్ధి చేసేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన సహకారాన్ని స్థానిక ఎమ్మెల్యేకు అందించాలన్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర మార్కెట్ యార్డులో పన్నులు వసూలు చేయడం లేదని, వెంటనే పన్ను వసూలు చేయాలన్నారు. అమరాపురం సబ్ మార్కెట్ కోసం పనులు మొదలుపెట్టి ఏర్పాటు చేయాలన్నారు. మడకశిర నూతనంగా నిర్మించిన టూరిజం భవనాన్ని వెంటనే అధికారులకు హ్యాండోవర్ చేసేలా చూడాలన్నారు. మడకశిర ఆస్పత్రిలో మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వీటితో మరిన్న సమస్యలను ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ రమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



నేతన్న నేస్తం మెగా చెక్కును అందిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం

పదునెక్కని నేల..!

◆ అంతటా చిరుజల్లులే
◆ కనిపించని తుఫాన్ ప్రభావం
◆ సన్నగిల్లుతున్న ఖరీఫ్ ఆశలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుపాను ప్రభావంతో అంతటా విస్తారంగా వర్షాలు పడుతున్నప్పటికీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాత్రం ఇప్పటికీ పదునవలేదు. సగానికిపైగా మండలాల్లో వర్షాభావ పరిస్థితులే కొనసాగుతున్నాయి. గతేడాది ఇదే సమయానికి జిల్లాలో మంచి వర్షాలే నమోదయ్యాయి. ఈసారి జూన్ ప్రారంభం నుంచి వర్షభావ పరిస్థితులే ఉంటూ వస్తున్నాయి. ఇప్పటికీ రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూడక తప్పడం లేదు. చాలా మండలాల్లో ఖరీఫ్ పంట విత్తనాలు వేయని పరిస్థితి నెలకొంది.

40 మండలాల్లో వర్షాభావం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 63 మండలాలుంటే 40 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. అనంతపురం జిల్లా 31 మండలాలుంటే 20 మండలాల్లో వర్షాభవం ఉంది. శెట్టూరులో అత్యధికంగా 60 శాతం వర్షపాతం లోటుంది. సాధారణ వర్షపాతం ఈ మండలం పరిధిలో 79 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 31.1 మిల్లీమీటర్లు నమోదయ్యింది. ఇవే కాకుండా కళ్యాణదుర్గం, యాడికి, వజ్రకరూరు మండలాల్లో 50 శాతానికిపైగా వర్షపాతం లోటుంది. గతేడాది ఇదే సమయానికి సాధారణ వర్షపాతం నమోదయ్యింది. గతేడాది జూన్ నెలలో అనంతపురం జిల్లాలో 61.5 మిల్లీమీటర్లు సాధారణ వర్షపాతం అయితే 82.5 మిల్లీమీటర్లు సాధారణం కంటే ఎక్కువగా పడింది. కాని ఈ నెల ఇప్పటికి 45.8 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయ్యింది. ఇక జులై నెలలో 42.7 మిల్లీమీటర్లకుగానూ 21 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. గతేడాది ఇదే సమయానికి 29.9 మిల్లీమీటర్లు నమోదయింది. సత్యసాయి జిల్లాలో 32 మండలాలకుగానూ 20 మండలాల్లో వర్షాభావం నెలకొంది. అందులో ఎనిమిది మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 12 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం

వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఖరీఫ్ సాగుపై పడింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు 16 లక్షల ఎకరాలయితే ఇప్పటి వరకు సాగైంది కేవలం 2.63 లక్షల ఎకరాల్లోనే అంటే సాదారణ సాగులో 16 శాతం మాత్రమే విత్తనం పడింది. అందులో అనంతపురం జిల్లాలో 1.59 లక్షల ఎకరాలయితే, సత్యసాయి జిల్లాలో 1.04 లక్షల ఎకరాల్లో సాగైంది. ప్రధాన పంట అయిన వేరుశనగ అనంతపురం జిల్లాలో 60 వేల ఎకరాల్లో వేరుశనగ సాగవగా, సత్యసాయి జిల్లాలో 86 వేల

ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఇక వేరుశనగ విత్తుకునేందుకు అవనువైన సమయం దాటిపోతోంది. జులై 15వ తేదీ వరకు సరైన సమయంగా రైతులు భావిస్తారు. ఆపైనా వేసినా దిగుబడి సరిగా రాదన్న రైతులు భావిస్తుంటారు. అయితే వ్యవసాయ శాస్త్రవేత్తలు మాత్రం ఆగస్టు మొదటి వారం వరకు విత్తుకునేందుకు అనువైన సమయమని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమే వర్షాభావం కారణంగా రైతులు సకాలంలో విత్తనం విత్తుకునేందుకు అనువైన పరిస్థితులు నెలకొనలేదు.

ప్రజలకు టిడిపి మేనిఫెస్టోని వివరిస్తున్న నాయకులు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కనగానపల్లి

వైసిపి పాలనలో అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులతో రెచ్చిపోతున్నారే కానీ ఎక్కడా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్ ధ్వజమెత్తారు. 'భవిషత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో కనగానపల్లి గ్రామంలో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం చంద్రబాబు మినీ మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. ప్రతి ఒక్కరికీ సహాయమందేలా దసరాకు పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సుపరిపాలన సాధ్యమన్నారు. నాలుగేళ్లలో మండలంలో ఒక్క సచివాలయం కానీ, హెల్త్ సెంటర్ కానీ, అగ్రికల్చర్ గౌడన్ కానీ పూర్తి చేసి చూపండని వైసిపి నాయకులకు సవాల్ విసిరారు. కార్యక్రమంలో సరిపూటి బాలయ్య, ఎంపిటిసి బిల్లె భాస్కర్, తెలుగు యువత నాయకులు బట్టా సురేష్‌చౌదరి, కసుమూర్తి వెంకటేష్, చల్ల బాలకృష్ణ, సోము, తరిగోపుల రాంచంద్ర, బాబు, నాగభూషణ, రాములమ్మ, అంకె వన్నూర్, ముస్కిన్, సాకే పోతలయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చిత్రహింస సంఘటనపై కమిషన్ ఆగ్రహం

ప్రజాశక్తి-హిందూపురం

చిన్నారి చిత్రహింసల ఘటనపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయింది. చిత్ర హింసలకు గురై స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని చంద్రకను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు కొండు సీతారాం, అదిలక్ష్మి త్రివర్ణ, పద్మావతి శుక్రవారం పరామర్శించారు. విద్యార్థినితో మాట్లాడి సంఘటన తీరును అడిగి తెలుసుకొన్నారు. ఇదే సందర్భంగా వైద్యులతో చిన్నారి ఆరోగ్యంపై ఆరా తీశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతు చిన్నారిపై జరిగిన సంఘటనను సుమోలాగా తీసుకున్నామన్నారు. ఈ సంఘటనపై నిక్షపాతంగా విచారణ చేసి వివిధ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని కలెక్టర్, ఎస్పిలకు అదేశాలు అందిస్తామన్నారు. ఇప్పటికే ఈ విషయంపై వారితో చర్చించినట్లు వివరించారు. ఈ సంఘటనకు పాల్పడింది చిన్నారి తల్లితో సహజీవనం చేస్తున్న వ్యక్తిగా తెలిసిందన్నారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. సభ్యసమాజం తలదించుకొనే ఇలాంటి సంఘటనలపై తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. ఇలాంటి విషయాలపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లక్ష్మీకుమారి, సీడీపీవో రెడ్డిరమణమ్మ, రూరల్ సిఐ కృష్ణారెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక పిహెచ్‌సి, సచివాల యం-1, కెజిబివి, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల, కళాశాలలను శుక్రవారం బాలల హక్కుల కమిషన్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల

బాధిత చిన్నారితో మాట్లాడుతున్న బాలల హక్కుల కమిషన్ సభ్యులు

వివరాలు, పిహెచ్‌సిలో వైద్య సేవలపై ఆరా తీశారు. సచివాలయ పోలీసులు, అంగన్వాడీలు ఉమ్మడి గా పనిచేసి బాల్య వివాహాలను నిర్మూలించాల న్నారు. అనంతరం కెజిబివిలో జిల్లాలోని 32 మంది ఎస్‌ఒలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలో తల్లిదండ్రులు లేని పిల్లలు, అనాథలు, పేదల పిల్లలకు సీట్లు కేటాయించాలని, సిఫార్సు లేఖలకు తావిచ్చి అర్హులకు అన్యాయం చేయవద్దని బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఆదేశించారు.అందులో భాగంతా పిల్లలకు అందిస్తున్న భోజనం, మెనూ, ఇంటర్, పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత, తదితర అంశాలపై ఆరా తీశారు. సిఫార్సు లేఖలకు సీటు కేటాయించి నట్లు ఫిర్యాదు అందితే కలెక్టర్‌కు రిపోర్ట్ చేయడంతో పాటు అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు సీతారాములు, పద్మావతి, ఆదిలక్ష్మి, జిసిడిఓ శివమాధవి, ఎంపిడిఒ నరసింహనాయుడు, డిప్యూటీ తహశీల్దార్ కుమార్‌రెడ్డి, ఎంఇఒ నాగరాజునాయక్, సిడిపిఒ రెడ్డిరమణమ్మ, ఎస్‌ఒలు నీలిమ, డాక్టర్ చిరంజీవి, సర్పంచి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ పోలీసు సేవలు ప్రత్యేకం

ఎస్పీ మాధవరెడ్డి

స్పెషల్‌బ్రాంచి సిబ్బందికి రివార్డు అందిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పోలీసు యంత్రాంగంలో స్పెషల్ బ్రాంచ్ సేవలు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ సిబ్బంది నిరంతరం అప్రమత్తతో ఉండాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హలులో స్పెషల్ బ్రాంచి సిబ్బందితో శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్ రెండు కళ్ళు లాంటివన్నారు. ప్రమాదకరమైన సంఘటన విషయాలలో, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వాటిని సిబ్బంది, తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యమైన, సున్నితమైన సమాచార సేకరణలో స్పెషల్ బ్రాంచ్ ఎంతో విలువైనదని తెలిపారు. ఇందులో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు విధులు నిర్వహిస్తున్న ప్రాంతాల్లోనే సంచరిస్తూ, స్థానిక ప్రజానీకం ఇతర అవకాశాల ద్వారా పక్క సమాచారాన్ని సేకరించాలన్నారు. అసాంఘిక శక్తుల వివరాలను ముందస్తుగా గుర్తించి సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి, మట్కా , బెట్టింగ్‌పై కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్‌బి ఫీల్డ్ సిబ్బంది అందరికీ షూష్, విధి నిర్వహణలో ప్రతిభ కనపరిచిన సిబ్బందికి రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ రవీంద్రారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

'దుద్దుకుంట' అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలి

మాజీ మంత్రి పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

పదవిని అడ్డుపెట్టుకుని తాను ముఖ్యమంత్రికి బినామీ అని చెప్పుకొంటూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బ్యాంకుల నుంచి వందల కోట్ల రూపాయలు కొల్లకొట్టాడని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లె మాట్లాడారు. దుద్దుకుంటకు రూ. 50 కోట్ల సిరాస్తులు ఉండవచ్చన్నారు. తన భార్య, తండ్రితో కలసి సాయి సుధీర్ కన్‌స్ట్రక్షన్ పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. తాను జగన్ బినామీని అంటూ కోట్ల రూపాయలకు ఎగనామం పెట్టడానికి కుట్ర చేశాడ న్నారు. ఈయన వ్యవహారం చూస్తే బ్యాంకులకు టోకరా వేసి విదేశాలకు పరారైన విజయ మాల్యా, నీరజ్ మోడీ గుర్తుకొస్తున్నారన్నారు. లోకేష్ తన పాదయాత్రలో ఒడిసిలో జరిగిన బహిరంగ సభలో దుద్దుకుంట కాదు దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి అంటూ ఆనాడే శ్రీధర్‌రెడ్డి దోపిడీని ఎండగట్టారన్నారు. పుట్టపర్తిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి జలగల్లా పీల్చి పిప్పి చేసి లక్షలాది రూపా యలు దోచుకున్నారని విమర్శించారు.

విలేకరులతో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

బ్యాంకులు సామాన్యునికి రూ.10 వేలు రుణం ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెడతాయని ఇన్ని రూ. కోట్లు దుద్దుకుంటకు బ్యాంకులు ఎలా ఇచ్చాయని ప్రశ్నించారు. జగన్ బినామీ అని చెప్పుకొంటున్నాడని దీనిపై సిఎం స్పందించాలని అన్నారు. ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న శ్రీధర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. పవిత్రమైన పుట్టపర్తి ప్రతిష్టను మంట కలిపాడన్నారు. ఇంకా ఎన్ని కోట్ల రూపాయలు కుచ్చుటోపి పెట్టాడో సిట్టిం గ్ జడ్జితో కానీ సిబిఐతో కానీ విచారణ చేయించి ఆయన అవినీతిని నిగ్గ తేల్చాలన్నారు. సమావేశంలో నాయకులు మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, గంగాధర్ నాయుడు, తెలుగు యువత నాయకులు జయప్రకాష్, అంబులెన్స్ రమేష్, ఓబులరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఉత్తమ సేవలందించాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ తిపేంద్రనాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో నిర్వహించిన ఎంఎల్‌సి, సిహెచ్‌ఒల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక ఆస్పత్రిలో సెమినార్ హాలులో డిపిఎంఒ చిన్న కుళ్లాయప్ప నాయక్ అధ్యక్షతన సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డిఎంహెచ్‌ఒ, డిసిహెచ్‌ఎస్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రోహిల్ కుమార్. కాయకల్ప కేరళ బృంద సభ్యులు సురేష్ బాబు, అనాల్ కుమార్ హాజరయ్యారు.

వ్యాపారాల్లో ఒడిదుడుకులు సహజమే

నా రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేకనే పల్లె విమర్శలు : ఎమ్మెల్యే దుద్దుకుంట

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వ్యాపారాలు చేసే వారికి ఒడదుడుకులు సహజమేనని, తన రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేక మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అనవసర విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకు రుణాలకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. సమయానికి రావాల్సిన డబ్బులు 6 నెలలు అయినా రాలేదని, దీంతో బ్యాంకు కంతు చెల్లించడంలో ఆలస్యమైన మాట వాస్తవమేనని తెలిపారు. తమ పార్టీ వాళ్లే కొందరు తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. తాను ప్రజల మనిషినని రుణాలు ఎగ్గొట్టి వెళ్లే అవసరం తనకు లేదన్నారు. తాను ఎలాంటి వాడినో నియోజక వర్గంలో ఏ ఒక్కరిని అడిగినా తెలుస్తుంద న్నారు. బ్యాంకర్లు నోటీసులు ఇచ్చినంత మాత్రాన అప్పు ఎగ్గొట్టినట్లు కాదన్నారు. వీలైనంత త్వరగా బ్యాంకు రుణం చెల్లిస్తామ న్నారు. మాజీ మంత్రి పల్లె అనంతపురంలోని రుద్రంపేట ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల భూములను కాజేశారన్నారు. టిడిపి నాయకులకు చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేసింది పల్లె కాదాని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి నుంచి తాను పోటీలో లేకుంటే సులభంగా గెలవవచ్చుని పల్లె పన్నాగం చేస్తున్నారన్నారు. 2024లో పల్లె ఎన్ని జిమ్మిక్కులు చేసినా తానే బరిలో ఉంటానని, గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

రైతాంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి విమర్శించారు. కదిరిలో శుక్రవారం నిర్వహించిన రైతుసంఘాల సమన్వయ కమిటీ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతు రెడ్డి, ప్రధాన కార్యదర్శి జేవీ రమణ,రైతు సంఘం నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటలకు మద్దతు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు అన్ని రకాల అప్పులు మాఫీ చేయాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేలా చట్టబద్ధత చేయాలని, విద్యుత్ ప్రైవేట్ కరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాడి పశువుల రైతులకు సబ్సిడీ రుణాలు అందించాలని, కూరగాయలు సాగు చేసే రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, ట్రేలు అందించాలని కోరారు. భూ యజమాలతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు హక్కుల పత్రాలు అందించాలని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని ముంపు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనె ల 26న కదిరిలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఉపాధి కూలీలతో సమావేశం

మడకశిర : మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామపంచాయతీలో శుక్రవారం రోజ్ గార్ దివస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి జయసింహ పే స్లిప్పులు, జాబ్‌కార్డు, ఆధునికరణ పనులు చేసే కోర్టులు, సమాచారం బోర్డుల ఏర్పాటుపై కూలీలకు తెలిపారు. సమావేశంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిప్పేస్వామి, బాబు, మేట్‌లు పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళలకు ఉజ్వల భవిష్యత్తు

గోరంట్ల : టిడిపితోనే మహిళలకు ఉజ్వల భవిష్యత్తు అని టిడిపి నాయకురాళ్లు పేర్కొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పార్థసారధి భార్య కమలమ్మ మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, అనసూయమ్మ, నాయకులు నరసింహులు, సుధాకర్‌రెడ్డి, జయరాం, వేణు, నరసింహప్ప, దాసయ్య, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయునికి వీడ్కోలు

రొద్దం : మండల పరిధిలోని కల్లుకుంట ప్రాథమిక పాఠశాలలో 11 ఏళ్లు పనిచేసి బదిలీపై దొడఘట్ట పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు తేజను శుక్రవారం హెచ్‌ఎం మల్లికార్జున, తోటి ఉపాధ్యాయులు బాలాజీ ఆధ్వర్యంలో గ్రామస్తులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచి క్రిస్టఫర్, ఉపసర్పంచి క్రిష్టప్ప, ఎంజెబి ప్రిన్సిపల్ గోపాల్, గిరిస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..?

ధర్మవరంలో రిలేదీక్షల్లో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, తదితరులు

కదిరిలో రిలేదీక్షల్లో పాల్గొన్న నాయకులు, కార్మికులు

పుట్టపర్తిలో కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

జగన్ తన పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు అనేక హామీలిచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీలన్నీ నెరవేర్చడంలో విఫలం చెందారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారానికి రెండోరోజుకు చేరుకున్నారు. రెండవ రోజు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట దీక్షను నిర్వహించారు. ఈ దీక్షలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు, చేనేత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజినేయులు, ఉమ్మడిజిల్లాల శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, సిఐటియు మండల కార్యదర్శి అయూబ్ తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన జగన్ హామీలు ప్రస్తుతం ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ అందరినీ నిలువునా మోసం చేశారని విమర్శించారు. మున్సిపల్ స్కూళ్లను విద్యాశాఖలోకలిపి 2వేల మంది స్వీపర్లను ఇంటికి పంపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎల్ ఆదినారాయణ, డివైఎఫ్‌వై నాయకులు బాలాజీ, షెక్షావలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బాబు, చెన్నకేశవులు, గౌరవాధ్యక్షులు పుల్లన్న, సభ్యులు ప్రసాద్,నరసమ్మ, వెంకటేశ్, పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కదిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాలు, జనార్ధన, బాలకృష్ణ, రాజు, నరసింహమూర్తి, సూరి, చిన్నకృష్ణ సిఐటియు నాయకులు జిఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన శుక్రవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్ళపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మున్సిపాలిటీల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మునిసిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, రామయ్య, పెద్దన్న, రమణ, రమేష్, గణేష్, సత్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు వారు చేసే పోరాటాలకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తుందనిటిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్ అన్నారు. మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజైన శుక్రవారం కొనసాగాయి. కార్మికులు చేస్తున్న ఆందోళనకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, సిఐటియు పట్ట కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈనెల 27వ తేదీన మున్సిపల్ కార్యాలయాల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శి జగదీష్, కోశాధికార ఆనంద్, శివ, గుర్నాథ్, బాబయ్య, రమేష్, కృష్ణమూర్తి, నారాయణ, కవిత, సుబ్బలమ్మ, శోభ, క్లాప్ వర్కర్స్ అనిల్, కిరణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు నమోదు

కొత్తచెరువు : ఓటరు నమోదు కార్యక్రమాన్ని రెవిన్యూ అధికారులు బిఎల్‌ఓలు పకడ్బందీగా నిర్వహించాలని పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాలోనే రికార్డులను పరిశీలించి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లోనూ ఓటర్ జాబితాను పరిశీలించి తప్పులు ఒప్పులు ఉన్న వాటిని సరిదిద్దాలన్నారు. కొత్త ఓటర్లను తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. బోగస్ ఓట్లు ఉంటే తక్షణమే వాటిపై విచారణ నిర్వహించి తొలగించాలన్నారు వీటి పైన వీఆర్వోలు బిఎల్‌ఓలు ప్రత్యేక దృష్టి సారించలేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, వీఆర్వోలు వేణుగోపాల్, నారాయణప్ప, చెన్నయ్య, కాటమయ్య, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

కదిరి టౌన్ : మండలంలోని పట్నం గ్రామంలోని జగనన్న కాలనీ నిర్మాణం పనుల కోసం నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించిపటేకల వైస్ ఎంపిపి ఆనంద్ నాయక్ తెలిపారు. గతంలో ఎమ్మెల్యే పట్నంలో గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ప్రజలు నీటి సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఆసందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎంపీపీ తోట అమరనాథ్ రెడ్డి,డిస్టిక్ అడ్వైజర్ బోర్డ్ మెంబర్ సుధీర్ రెడ్డి సహకారంతో జగనన్న కాలనీలో నూతన బోరును వేయించి అలాగే చౌడేశ్వరి గుడి వద్ద వున్నా బోరు కూడా రీ బోర్ చేయించి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు.

కెజిబివిలో వైద్యశిబిరం

నల్లచెరువు : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ బీఐనుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి మలేరియా సబ్‌యూనిట్ సూపర్వైజర్ మహబూబ్ బాషా, సిహెచ్ఇ రామచంద్రారెడ్డి, పిహెచ్ఎన్ భారతి, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి విధానాలతో ప్రజలకు విసుగు : కాంగ్రెస్

ప్రజాశక్తి ముదిగుబ్బ

బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బాసినేని ప్రభాకర్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే 2024లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిషార్‌అహ్మద్, నాగరాజు, ఆదినారాయణ, శివకుమార్, సురేష్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు విరాళం

తనకల్లు : మండలంలోని కనసానివారి పల్లి వద్ద ఉన్న గంగమ్మ ఆలయంలో జాతర నిర్వహణకు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు రూ. 30 వేలను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వినోద్ కుమార్, వైఎస్ఆర్‌పీ యువ నాయకులు సమరసింహారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి శుక్రవారం గొల్ల వారిపల్లి కాలనీ వాసులకు అందజేశారు.

ఆర్టీసీలో గ్రీవెన్స్ డే

పుట్టపర్తి అర్బన్ : ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ కార్యాలయంలో గ్రీవెన్స్ డేను నిర్వహించారు. ప్రతి నెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు డిపిటిఒ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆరు డిపోలలో మేనేజరు స్థాయి గ్రీవెన్స్ డే నిర్వహించి ఆర్టీసీ ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు. డిపో స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు జిల్లా ప్రజా రవాణా శాఖ కార్యాలయంలో అర్జీలు ఇస్తున్నారన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గ్రీవెన్స్ డే లో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం వివిధ డిపోల నుంచి మొత్తం 31 మంది అర్జీలను సమర్పించుకున్నారని తెలిపారు.

మణిపూర్ అత్యాచార నిందితులను శిక్షించాలి

కదిరిలో ఐద్వా నిరసన

హిందూపురంలో ఆందోళనలో పాల్గొన్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

మణిపూర్ లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం కదిరిలో ప్ల కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు శాంతిబాయి, అమరావతి, లక్ష్మీబాయి, రమాదేవి, మణి, హేమావతి సిఐటియు నాయకులు జగన్మోహన్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు గిరిజన జాతుల మధ్య చెలరేగిన ఘర్షణను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మణిపూర్ ఘర్షణలకు కేంద్ర, ఆ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, మణిపూర్లో శాంతిభద్రతలు పరిరక్షించాలని కోరారు.

హిందూపురం : మణిపూర్ మానవ మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని చిన్న మార్కెట్ పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ ఆందోళనకు సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మణిపూర్‌లో శాంతిభద్రతలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, వీరేష్, రంగనాథ్, బాబా ఫక్రుద్దీన్, హేమంత్, నాగరాజుతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : పల్లె

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐలో శుక్రవారం నిర్వహించిన ఆర్‌టిఎస్ శిక్షణ కార్యక్రమం భాగంగా ఒడిసి, నల్లమాడ, అమడగూరు క్లస్టర్ ఇన్‌ఛార్జులు మండల పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా పల్లె మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమన్నారు. రాష్ట్రంలో సైకో పాలనతో ప్రజలు విసిగిపోయారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శాసన సభ్యత్వాన్నిరద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో ఓబులదేవర చెరువులో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై టిడిపి నాయకులు బైటాయించారు. వందల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగవేసిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు సామకోటి ఆదినారాయణ, టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టాఓబుల్ రెడ్డి, ఆర్ఎంపి జాకీర్, బోయపల్లి శివారెడ్డి, నిజాం, మండోజి ఆరిఫ్ ఖాన్, షబ్బీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆరోపణలు

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయనపై బురద జల్లుతున్నారని వైసిపి ఎస్‌టి సెల్ తిరుపాల్ నాయక్ విమర్శించారు. ఈ మేరకు ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ఓడిపోయిన సోమశేఖర్ రెడ్డి 2019లో కనుమరుగై 2024 లో టికెట్ ఆశిస్తున్నారని అందుకోసం శ్రీధర్ రెడ్డి పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోమశేఖర్ రెడ్డికి మంచి సాన్నిహిత్యం ఉందని వీరి ఇరువురు ఎమ్మెల్యేను రాజకీయంగా దెబ్బతీయడానికి లోపాయి గారి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు.

ఓబుల దేవర చెరువు : ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని వైసిపి మండల నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు షామీర్‌బాషా, మండల అగ్రి అడ్వైజర్ కమిటీ ఛైర్మన్ లక్ష్మిరెడ్డి, మామిళ్ళకుంట్లపల్లి సర్పంచి రంగారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆదినారాయణ, బాబాసాహెబ్ పల్లి సూర్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యే తన ఆస్తులు తనఖా పెట్టి రుణాలు తీసుకుంటే వాస్తవాలు తెలుసుకోకుండా టిడిపి నాయకులు రాద్ధాంతం చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ విషయంపై టిడిపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలందరికీ లబ్ధి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని ఆర్డీవో భాగ్యరేఖ పేర్కొన్నారు. శుక్రవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ప్రశాంతి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దీనినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ తిప్పన్న, కౌన్సిలర్లు నారాయణరెడ్డి, రిషికేశవరెడ్డి, ఆరు వార్డుల కౌన్సిలర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : జగనన్న సురక్షతో ప్రజల ఇళ్లవద్దకే ప్రభుత్వ సేవలు అం దుతున్నాయనివైసిపి సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి అన్నారు. శుక్రవారం హిందూపురం పురపాలక సంఘంలోని రహమత్‌పురం, తదితర ప్రాంతాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమెతో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మేన్ బలరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతు పురపాలక సంఘంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా కొద్ది రోజుల్లోనే దాదాపు వేలాది మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వార్డు కౌన్సిలర్లు షాజియా, మారుతీ రెడ్డి, శివ, ఆసీఫ్‌వుల్లా, సునీత, మల్లికార్జున, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండల పరిధిలోని లక్కసముద్రం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. స్థానిక సర్పంచి తొలిసమ్మతో కలసి అర్హులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకట రెడ్డి. ఎంపీపీ రఫీ నాయక్, డీకే బాబు తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

నిరసన దీక్షలో పాల్గొన్న విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

పెనుకొండలో విఆర్‌ఎలు, నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి కొత్తచెరువు

విఆర్‌ఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, మండల అధ్యక్షులు శివప్రసాద్, నాయకులు చెన్నయ్య, సాయి, గంగాధర్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఎలు చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారానికి రెండోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్‌ఎల సమస్యల పరిష్కారం కోసం నాలుగు సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తక్షణమే విఆర్‌ఎలకు కనీసన వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని అర్హులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ స్వాతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు బాబు, పద్మావతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

బుక్కపట్నం : విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేసి నామినీలుగా పనిచేస్తున్న వారందరిని విఆర్‌ఎలుగా గుర్తించాలని ఆసంఘం నాయకులు డిమాండ్ చేశారు. విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల మండల అధ్యక్షులు పెద్దన్న, చలపతి, పుల్లప్ప, నరసింహుడు, తిప్పన్న, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : విఆర్‌ఎల సమస్యలు ప్రభుత్వానికి కనిపించవా అని సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాస్ ప్రశ్నించారు. విఆర్‌ఎలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త దీక్షలలో భాగంగా ముదిగుబ్బ మండలంలోని వీఆర్ఏలు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షా కార్యక్రమానికి రెండవ రోజు సిపిఐ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో నాయకులు, విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : విఆర్‌ఎల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజు శుక్రవారం కొనసాగాయి. హిందూపురంలో నిర్వహించిన రిలేదీక్షలకు సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప, రాము మద్దతు పలికారు. ఈ సందర్భంగా అర్ధ నగ్నంగా దీక్షా శిబిరంలో మోకాళ్లపై కుర్చొనినిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం నాయకులు గంగప్ప, నారాయణప్ప, లక్ష్మీ నరసప్ప, రంజిత్, కోటిపి లక్ష్మీ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో భాగంగా శుక్రవారం విఆర్‌ఎలు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిఎం జగన్ విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, విఆర్‌ఎల సం ఘం నాయకులు ఆంజనేయులు, నరసప్ప, పుల్లన్న, గోవిందప్ప, సుబ్బరాయుడు, చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మడకశిరలో అనుమానాస్పద ఘటన

వ్యక్తి మృతి.. కొన ఊపిరితో మహిళ

ప్రజాశక్తి-మడకశిర

మడకశిర పట్టణంలో శుక్రవారం ఉదయం ఓ అనుమానాస్పద ఘటన వెలుగుచూసింది. పట్టణ సమీపంలోని మధుగిరి సర్కిల్‌లోని భవనంలో ఓ వ్యక్తి మరణించగా, మరో మహిళ కొన ఊపిరితో కొట్టుమిట్లాడుతూ కన్పించింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిశీలించగా వారి వద్ద విషద్రావకం వాసన వస్తున్నట్లు గుర్తించారు. కొన ఊపిరితో ఉన్న మహిళను వెంటనే చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె పూర్తిగా అపస్మాకర స్థితిలోకి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి, అపస్మారక స్థితిలో ఉన్న మహిళ వయస్సు 20 సంవత్సరాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా వీరిద్దరూ స్థానికులు కాకపోవడంతో వారి వివరాలు తెలుసుకోవడం కష్టం అయ్యింది. వీరిద్దరూ ఎవరు.? మడకశిరకు ఎందుకు వచ్చారు.? ఆత్మహత్య చేసుకున్నారా.? లేక మరో ఏదైనా కారణం ఉందాన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రొద్దం : మండల పరిధిలోని పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలో రొద్దం, మరువపల్లి మధ్యలోని మసీదు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు.. ఎల్‌జిబి నగర్‌కు చెందిన శివారెడ్డి శుక్రవారం సూపర్ ఎక్సెల్‌పై పావగడ వైపు నుంచి పెట్రోల్ తరలిస్తూ అదుపుతప్పి మసీదు ప్రహరీని ఢీకొనంతో గాయాలయ్యాయి. అలాగే రూ. 4 వేల రూపాయలు విలువ చేసే పెట్రోల్ నేలపాలైంది. విషయం తెలుసుకున్న శివారెడ్డి భార్య సంఘటనా స్థలానికి చేరుకొని అతడిని కారులో పెనుకొండలో ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.

బియ్యం లారీ పట్టివేత

అమరాపురం : కర్నాటకకు అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీని శుక్రవారం స్థానిక పోలీసులు పట్టుకు న్నారు. అందిన సమాచారం మేరకు స్పెషల్ పార్టీ పోలీసులు దాడులు చేసి మండల పరిధిలోని వి.అగ్రహారం గ్రామ సమీపంలో బియ్యం బస్తాల లారీని పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

మెకానిక్ దుకాణంలో చోరీ

రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప కుమారుడు నంజేగౌడ మెకానిక్ దుకాణంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. దుకాణంలో రూ. 6 లక్షల విలువ చేసే స్టార్టర్ మోటర్‌కు సంబంధించిన సామగ్రి ఉన్నట్లు బాధితుడు తెలిపారు. వీటిలో మోటర్లు 13, రోటర్స్ 8, స్టార్టర్ 1, కాపర్ వైరు 40 కిలోలు మొత్తం రూ. 3 లక్షల సామగ్రి చోరీకి గురైనట్లు బాధితుడు పేర్కొన్నాడు.

పేకాట జూదరులు అరెస్టు

కొత్తచెరువు : మండల పరిధిలోని ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ లింగన్న తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుండి రూ.14, 200 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

విలేకరుల నిరసనకు 'పల్లె' మద్దతు

ఓబుల దేవర చెరువు : ఇళ్ల స్థలాల కోసం విలేకరులు చేపట్టిన నిరసనకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మద్దతు తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం ఐదురోజులుగా విలేకరులు రిలేదీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి రిలే నిరాహారదీక్షలు చేస్తున్న మీడియా ప్రతినిధులకు పూలమాలలు వేసి తన సంఘీభావం తెలిపారు. అనంతరం తహశీల్దార్ రామనాథరెడ్డిని కలిసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేలమందికి ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలు చేశామని చెపుతున్న ఎమ్మెల్యే కేవలం 8 మంది పాత్రికేయులకు 5 సెంట్లు చొప్పున ఇంటి స్థలం మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారుమీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జెరుపిటి అంజనప్ప, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్, ఒడిసి టిడిపి కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శిసుధాకర్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు సౌదీ నాగరాజ్ ,పుట్టపర్తి మైనార్టీ ప్రధాన కార్యదర్శి పొగాకు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

డెంగీపై అవగాహన ర్యాలీ

చిలమత్తూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మండలకేంద్రంలో శుక్రవారం డెంగీపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రామక్రిష్ణ మాట్లాడుతూ డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ జయచంద్ర, ఎమ్ఎల్‌హెచ్‌పి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వాహనం అడ్డగింత

ప్రజాశక్తి-మడకశిర

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం గుడిబండ మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళలు మడకశిర పట్టణంలో కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్నారు. స్థానిక టిటిడి కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశానికి కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరామ్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన తర్వాత కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయ డానికి అక్కడ దాదాపు 250 మంది మహిళలు వేచి ఉన్నారు. అయితే కలెక్టర్ వారితో మాట్లాడకుండా వెళ్లిపో తుండడంతో వారు కలెక్టర్ వాహనాన్ని అడ్డగించారు. ఈ సందర్భంగా తాలూకా సిపిఐ ఇన్‌ఛార్జి పవిత్ర మాట్లా డుతూ గతంలో దళితుల శ్మశానవాటికకు స్థలం కేటాయించగా అధికారులు, రాజకీయ నాయకులు కలిసి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి శ్మశానవాటికను ఏర్పాటు చేయకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

మహిళా శక్తి పథకం ఎంతో ఉపయోగం

ధర్మవరం టౌన్ : చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి మేనిఫేస్టోలో పొందుపరచిన మహిళా శక్తిపథకం మహిళలకు ఎంతో ఉపయోగమని తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు ముతుకూరు బీబీ అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 23వ వార్డులో ఇంటిం టికి వెళ్లి కరపత్రాలను పంచుతూ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు స్వర్ణకుమారి, మున్నీ, మీనాక్షి, అఖిల, రత్నమ్మ, శారద, యశోద, వెంకటలక్ష్మి, సుగుణ, రమాదేవి, మంజుల, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి పరిశీలన

హిందూపురం : స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిని పిఆర్‌సి (పాపులేషన్ రీస్చర్ సెంటర్) కేరళ వైద్యుల బృందం సురేష్ కుమార్, అనిల్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో పరిశుభ్రత, వైద్యులు, సిబ్బంది పనితీరు, అందుతున్న సేవలు, పరికరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిపిఎంఒ చిన్నకుళ్లాయప్ప నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి

చిలమత్తూరు : మండలంలోని కొడికొండ పంచాయతీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త టిఎన్ దీపిక అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం మండలంలోని కొడికొండ లో పర్యటించారు. ఈ సందర్భంగా కొడికొండ సర్పంచి లక్ష్మిదేవి, సర్పంచి భర్త వైసిపి సీనియర్ నాయకులు రాజారెడ్డి తదితరులు దీపికకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి పై స్థానిక నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో దిగువపల్లి తండా సర్పంచి నీలిబాయి, ఎంపిటిసి రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు